

కామారెడ్డిలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న నిజామాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు



రాజంపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

- మ్యానిఫెస్టోను వివరిస్తూ..
- గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

మాచారెడ్డి/భిక్కనూరు/బీబీపేట్/దోమకొండ, నవంబర్ 14 : పలు మండలాలు, గ్రామాల్లో కేసీఆర్‌కు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు మంగళవారం ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందాయని, బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. కామారెడ్డి పట్టణంలో కేసీఆర్‌కు మద్దతుగా నిజామాబాద్ జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు ప్రచారం నిర్వహించారు. పాల్వంచ మండలంలోని మంథనిదేవునిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కలాలి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. భిక్కనూరు మండలం జంగంపల్లి, బీబీపేట, రాజంపేట, దోమకొండ, కామా రెడ్డి మండలం లింగాయిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు.







మంథనిదేవునిపల్లి, బీబీపేట్, జంగంపల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ఈవీఎం, వీవీ ప్యాట్ల సర్దుబాటుకు చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్ జితేశ్ వీ పాటిల్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, నవంబర్ 14 : నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగియడంతో పాటు బుధవారం ఉపసంహరణ అనంతరం బరిలో నిలబడే అభ్యర్థులకు అ నుగుణంగా పొరుగు జిల్లాల నుంచి ఈవీఎం, వీవీ ప్యాట్ల సర్దుబాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులతో కలిసి పోలీసు కార్యాలయం సమీపంలోని ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. నామినేషన్ల ఉపసంహరణ ముగిసిన వెంటనే అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తూ బ్యాలెట్ పేపర్ ముద్రణ చేపట్టాలన్నారు. ఓటరు జాబితా సిద్ధం గా ఉంచుకోవాలని, ఓటరు స్లిప్పులు అందజేయడంతో పాటు ప్రతి ఇంటికీ ఓటరు గ్రేడ్ పంపిణీ అయ్యేలా చూడాలన్నారు. ఫారం-2డీ ద్వారా ఇంటి వద్దే ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్న వారి నుంచి పోస్టల్ బ్యాలెట్‌ను రెండు రోజుల్లో తీసుకునేలా రూట్ మ్యాప్‌తో బృందాలను సిద్ధం చేసుకొని, రాజకీయ పార్టీల ఏజెంట్లకు సమాచారం అందించాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు మను చౌదరి, చంద్ర మోహన్, రిటర్నింగ్ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, ఎన్నికల పర్యవేక్షకులు ఉన్నారు.

**ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారమే ఏర్పాట్లు**

కామారెడ్డి, నవంబర్ 14 : ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం రెండో విడుత ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర పోలింగ్ సిబ్బంది బృందాల ఏర్పాట్లు ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా సాధారణ పరిశీలకులు ఛిఫంగ్ అర్థర్ వర్చ్యాయియో, జగదీశ్ సమక్షంలో పారదర్శకంగా నిర్వహించామని ఎన్నికల అధికారి జితేశ్ వీ పాటిల్ తెలిపారు. మంగళవారం ఆయన కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కామారెడ్డి, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాలతోపాటు బాన్సువాడలోని మూడు మండలాల్లో ఏర్పాటు చేస్తున్న 913 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల కమిషన్ రూపొందించిన ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ ద్వారా నిర్దేశించిన ప్రకారం 913 బృందాలను కేటాయిస్తున్నట్లు తెలిపారు. అదనంగా మరో 20 శాతం బృందాలను ఏర్పాటు చేసి సిద్ధంగా ఉంచుతున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఐదు మహిళా పోలింగ్ స్టేషన్ల చొప్పున పోలింగ్ కేంద్రాలకు మాత్రం సిబ్బందిని మ్యానువల్‌గా కేటాయిస్తున్నామని చెప్పారు. ఈ నెల 21, 22, 23వ తేదీల్లో ఆయా నియోజకవర్గాల్లో ఈవీఎంలు, వీవీ ప్యాట్‌ల నిర్వహణ, మాక్ పోలింగ్, ఓటింగ్ యంత్రాల్లో సమస్య తలెత్తితే ప్రత్యామ్నాయ చర్యలు తదితర అంశాలపై మాస్టర్ ట్రైనీలతో రెండో విడుత శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇస్తామన్నారు. సమావేశంలో మ్యాన్ పవర్ నోడల్ అధికారి రాజారామ్, రఘునందన్, నెట్ వర్క్ ఫీల్డ్ ఇంజినీర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు రిక్రూట్‌మెంట్ డ్రైవ్

కామారెడ్డి, నవంబర్ 14 : జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాలలో గురువారం ఎంఎస్ఎన్ ల్యాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ బాలాజీరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, ఫార్మాటెక్, ఎంఎల్‌టీ 2022-23 సంవత్సరాలో పాస్ అయిన వారు అర్హులని తెలిపారు. ఎస్సెస్సీలో 60 శాతం, ఇంటర్‌టో 55 శాతం మార్కులతో పాస్ అయిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు గురువారం ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9154829055, 9182063878 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# ఆర్థికసాయం అందజేత

భిక్కనూరు, నవంబర్ 14 : మండలంలోని అంతంపల్లి గ్రామానికి చెందిన జీడి లచ్చవ్వ సోమవారం రోజు అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుల ద్వారా రూ.10 వేల అర్థిక సహాయన్ని అందించారు. బస్వాపూర్‌కు చెందిన జిట్ట శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందగా రూ.10 వేలను ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా కుటుంబ సభ్యులకు అందించారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మధుమోహన్‌రెడ్డి, విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ గోపాల్, గ్రామ శాఖ అధ్యక్షుడు పోచయ్య, వీడీసీ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు సంజీవ్‌రెడ్డి పాల్గొన్నారు.

**ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో**

బీబీపేట్, నవంబర్ 14 : బీబీపేట్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన శివనూరి బిక్షపతి కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. చికిత్స నిమిత్తం జనగామ గ్రామానికి చెందిన ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్, ఎంపీపీ బాలమణి, ఎంపీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ జనగామ గ్రామ అధ్యక్షుడు సిద్ధరాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



సరంపల్లి గ్రామంలో వివిధ వేషధారణలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

కామరెడ్డి/కామారెడ్డి రూరల్, నవంబర్ 14 : జిల్లా కేంద్రంలోని ఆర్కిడ్స్, లిటిల్ స్కాలర్స్ పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు నెహ్రూ ఇతర స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి వేడుకలను నిర్వహించారు. నెహ్రూకి చిన్న పిల్లలు అంటే ఎంతో ఇష్టం అని,అందుకని ఆయన పుట్టిన రోజున బాలల దినోత్సవం జరుపుకొంటామని ఆయా పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యాయులు అన్నారు. కార్యక్రమంలో ఆర్కిడ్స్ పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్ గోవర్ధన్‌రెడ్డి, ఆర్‌కే కళాశాల సీఈవో జైపాల్ రెడ్డి, డైరెక్టర్ సదాశివరెడ్డి, గంగాధర్, లిటిల్ స్కాలర్స్ పాఠశాల యాజమాన్యం పున్న అరుణ, పున్న రాజేశ్, పున్న పావని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కామారెడ్డిలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. పాఠశాల హెడ్‌మాస్టర్ గంగకిషన్, టీచర్లు జంగం శ్రీశైలం, సాదిక్, సాయిలు, నీలిమ, శ్రీనివాస్, కరుణ, మాధురి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కే ఎమ్మార్పీఎస్ టీఎస్ మద్దతు



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్యాదర్శి శంకర్

భిక్కనూరు,నవంబర్14 : ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి ఢిల్లీకి ప్రతినిధుల బృందాన్ని పంపి మాదిగల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకే ఈ ఎన్నికల్లో మద్దతు ఇస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పోట్టిగిని శంకర్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఒకే వర్గానికి కొమ్ముకాస్తుందని ఆరోపించారు. సమావేశంలో దోమకొండ మండల అధ్యక్షుడు కొమ్ముశ్రీరాములు, మాచారెడ్డి మండల అధ్యక్షుడు రవి, భిక్కనూరు అధ్యక్షుడు బాబు, కామారెడ్డి అధ్యక్షుడు సిద్ధరాములు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలో నగదు పట్టివేత

బీబీపేట్, నవంబర్ 14 : బీబీపేట్, జనగామ రోడ్డులో ఎస్సై సాయిరెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి సోమవారం రాత్రి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలో ఓ వ్యక్తి ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.51 వేలను తీసుకెళ్తుండగా వాటిని స్వాధీనం చేసుకున్నట్లు మంగళవారం ఎస్సై తెలిపారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఓటింగ్‌పై అవగాహన



ఓటింగ్‌పై అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

కామారెడ్డి, నవంబర్ 14 : జిల్లా కేంద్రంలోని వశిష్ఠ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో విద్యార్థులకు ఎలక్షన్స్ అండ్ ఓటింగ్ పై మంగళవారం అవగాహన కల్పించడానికి మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర్ మాట్లాడుతూ.. ఓటు హక్కు అనేది మన బాధ్యత అని అన్నారు. అందరూ విధిగా ఓటింగ్‌లో పాల్గొనడమే కాకుండా తమ ఇంట్లో వారికి, చుట్టు పక్కల వారికి అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు నర్సింహులు, రమేశ్, శ్రీనివాస్, సుధాకర్, స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.